## రక్తదానానికి ముందుకు రావాలి



నీలోఫర్ కేఫ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శిబిరంలో రక్తదానం చేస్తున్న యువకులు

తెలుగు యూనివర్సిటీ, మార్చి 13 : తలసీమియా రోగుల కోసం రక్తదానం చేసేందుకు యువత మందుకు రావాలని టీఎస్‌సీఎస్ అధ్యక్షుడు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్ పిలుపునిచ్చారు. తలసీమియా సికిల్ సొసైటీ కేఫ్ నీలోఫర్ ధ్వర్యంలో నీలోఫర్ కేఫ్ ప్రాంగణంలో తలసీమియా రోగులకు అందించేందుకు చేపట్టిన రక్తదాన శిభిరంలో పలువురు యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేసి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. తెలంగాణలో తలసేమియా రోగులకు రక్తమార్పిడి కోసం అవసరమైన రక్తాన్ని అందించేందుకు రక్తదాతల ఆవశ్యకత ఎంతో ఉందని డాక్టర్ చంద్రకాంత్ అన్నారు. సేకరించిన రక్తాన్ని రక్తమార్పిడి అవసరమయ్యే రోగులకు ఉపయోగిస్తామని ఆయన తెలిపారు. టీఎస్‌సీఎస్ బోర్డు జాయింట్ సెక్రటరీ ఎంఏ అలీమ్‌బేగ్, సభ్యుడు మెహ్మద్ అమీన్, నీలోఫర్ కేఫ్ యజమాని అనుముల శశాంక్ పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జ్యోత్స్నకు.. అవార్డు



అవార్డును అందుకుంటున్న ప్రొఫెసర్ జ్యోత్స్న

కాచిగూడ, మార్చి 13 : కాచిగూడకు చెందిన ప్రొఫెసర్ తిరునగరి జ్యోత్స్నకు ప్రతిష్టాత్మక టాప్ 20 గ్లోబల్ ఉమెన్ ఆఫ్ ఎక్సలెన్స్ 2025 అవార్డును అమెరికాలోని వాషింగ్టన్ డీసీ క్యాపిటల్‌లో గురువారం అందుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళా నాయకత్వం వారి సంకల్ప శక్తిని ప్రోత్సహించే దిశగా 13వ వార్షిక అమెరికన్ మల్టీ ఎత్నిక్ కమిషన్ (ఏఎంఈసీ) అంతర్జాతీయ మహిళా దినోత్సవాల్లో ఈ అవార్డును ఆమెకు ప్రదానం చేశారు. ఈ అవార్డు తనకు గౌరవాన్నిఇవ్వడమే కాకుండా తెలుగు మహిళల శక్తి,ప్రతిభ, నాయకత్వాన్ని, ప్రపంచానికి చాటి చెప్పే గొప్ప గుర్తింపుగా భావిస్తున్నానని తెలిపారు.

## పూర్తైన వీడీసీసీ రోడ్డు పనులు



ప్రజలకు ఉత్తమ రవాణా సౌకర్యాలు కల్పించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గురువారం నానల్‌నగర్ డివిజన్ టోలిచౌకి చౌరస్తాలో నిర్మించిన వీడీసీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ నసీరొద్దీన్ పరిశీలించారు.

– మెహిదీపట్నం, మార్చి 13

# ఉత్సాహంగా హోలీ..



హోలీ సంబురాలలో పాల్గొన్న విద్యార్థినులు, అధ్యాపకులు



హోలీ సంబురాలలో స్టాన్లీ మహిళ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులు





హోలీ సంబురాలలో స్టాన్లీ విద్యార్థినులు

అబిడ్స్ మార్చి 13: స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో హోలీ పండుగను విద్యార్థినులు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని రంగులు చల్లుకొని సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యప్రసాద్ లంక మాట్లాడుతూ.. హోలీ పండుగ ప్రేమ, స్నేహానికి ప్రతీక అన్నారు. సహజ రంగులతో హోలీ వేడుకలను జరుపుకోవాలని విద్యార్థులను ఆయన కోరారు. కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ కృష్ణారావు, డైరెక్టర్ లు, సభ్యులు టి రాకేశ్‌రెడ్డి, ఆర్ ప్రదీప్‌రెడ్డి, డీన్ ప్రొఫెసర్ ఎ.వినయ్‌బాబు, డైరెక్టర్ డాక్టర్ వి.అనురాధ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రమేశ్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమణ మూర్తి పాల్గొన్నారు.

**గోల్కొండ మహిళా డిగ్రీ కళాశాలలో..**

మెహిదీపట్నం : కార్వాన్ నియోజకవర్గం లోని గోల్కొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం సైన్స్ విభాగం ఆధ్వర్యంలో పర్యావరణ హిత హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమాన్ని కళాశాల ప్రధానాచార్యులు టి.శ్రీ లక్ష్మి ప్రారంభించి మాట్లాడారు.



గోల్కొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో

**జియాగూడలో కామదహనం..**

జియాగూడ : జియాగూడ డివిజన్ పరిధిలోని ప్రాంతాలలో గురువారం కామదహనం వేడుకలు ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ఇమామ్ పురా నవభారత్ సంఘం ఆధ్వరంలో సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ ఘనంగా హోలీ పండగను పురస్కరించుకోని ప్రతి సంవత్సరం మాదిరిగానే గురువారం రాత్రి కామదహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి కామదహనం నిర్వహించారు.

## ఎమ్మెల్సీ కవితకు జన్మదిన శుభాకాంక్షలు



రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు గురువారం కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు మొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్, నాయకులు గున్నాల రంగారెడ్డి,ముత్యాల భాస్కర్, గంగాధర్ పాల్గొన్నారు.

–మెహిదీపట్నం/కార్వాన్, మార్చి13

## స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి



మున్సిపల్ కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

గోల్నాక, మార్చి 13: స్థానిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అంబర్ పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం డివిజన్ లోని మున్సిపల్ కాలనీలో ఆయన పాదయాత్ర నిర్వహించి స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా రహదారి దెబ్బతినడం, తాగు నీటి సరఫరాలో ఇబ్బందులు, వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. దీంతో కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు రంగు సతీశ్‌గౌడ్, యూసుఫ్‌బాబా, రహీం, జాంగిర్ తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆనంద్ కుమార్‌గౌడ్

అబిడ్స్ మార్చి 13: గోషామహల్ నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు గోషామహల్ బీఆర్ఎస్ నాయకుడు ఎం ఆనంద్‌కుమార్‌గౌడ్ తెలిపారు. గురువారం ఆయన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను ఆయన నివాసంలో కలిసి గోషామహల్ నియోజకవర్గం లో సీసీ రోడ్లు, సీవరేజీ, మంచినీటి పైప్‌లైన్ తదితర అభివృద్ధి పనులు చేపట్టాలని వినతిపత్రం సమర్పించారు. దీంతో స్పందించిన మంత్రి వెంటనే గోషామహల్‌లో అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జలమండలి ఎండీ, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. సమస్యలు విన్నవించిన వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆనంద్‌కుమార్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. గోషామహల్ సర్కిల్ పరిధిలో జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్ అధికారుల పని తీరు, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, టౌన్ ప్లానింగ్‌లో జరుగు తున్న అవకతవకలను మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వివరించినట్లు ఆనంద్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

## ఈఎన్‌టీ దవాఖానలోని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి



ఖాళీలను భర్తీ చేయాలని డైరెక్టర్ రవీందర్ నాయక్‌ను కలిసిన టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ఎస్ ఎం ముజీబ్ హుస్సేన్

సుల్తాన్‌బజార్, మార్చి 13: ఈఎన్‌టీ ప్రభుత్వ దవాఖానలో ఫార్మాసిస్ట్, రేడియోగ్రఫీ ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం టీఎన్జీవో ఈఎన్‌టీ దవాఖాన యూనిట్ అధ్యక్షుడు తూముకుంట రాజు వినతి మేరకు కోటిలోని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డీ హెచ్ డాక్టర్ రవీందర్‌నాయక్‌ను కలిసి ఈ ఏంటి దవాఖానలో నెలకొన్న ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని అన్నారు. అనంతరం వారు సింగం అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు తో కలిసి మాట్లాడుతూ.. రెగ్యులర్ ఉద్యోగులు లేక, ఖాళీలు భర్తీ చేయకపోవడంతో దవాఖానకు వచ్చే ఔట్ పేషెంట్లకు మందులు సరఫరా చేయడానికి చాలా ఇబ్బంది కలుగుతుందని అన్నారు. దవాఖానలో మార్చుల్ ప్రొఫెసర్ స్థానంలో ముగ్గురు మాత్రమే ఉన్నారని అన్నారు. మెడికల్ స్టోర్స్, సబ్ స్టోర్స్ చూసుకోవ డానికి సిబ్బంది లేని కారణంగా మెడిసిన్స్ ఆపరేషన్ థియేటర్‌కి, వార్డులలో ఇన్ పేషంట్ రోగులకి మందులు ఇవ్వడానికి తీవ్ర జాప్యం జరుగుతుందని అన్నారు. ఈ విషయమై డీహెచ్ డాక్టర్ రవీందర్ నాయక్ త్వరలోనే సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారని అన్నారు. కేంద్ర సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకటేశ్వర్లు, టీఎన్‌జీవోస్ మెడికల్ హెల్త్ ఫోరం అధ్యక్షుడు కిరణ్‌రెడ్డి కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, టీఎన్‌జీవో డీ ఎం ఈ యూనిట్ అధ్యక్షుడు మామిడి ప్రభాకర్, ఈఎన్‌టీ యూనిట్ సభ్యులు ఆఫీస్ సూపరింటెండెంట్ సునీల్, హెల్త్ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు

## బీసీ మహిళలకు 50 శాతం సబ్ కోటా కల్పించాలి





పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఐ నారాయణ, అజిత్ పాషా, గుజ్జ కృష్ణ తదితరులు

కాచిగూడ, మార్చి 13: బీసీ మహిళల సబ్ కోటాకు రాజ్యాంగబద్ధమైన రక్షణ కల్పించాలని సీపీఐ జాతీయ నాయకుడు నారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 18వ తేదీన బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఉపాధ్యక్షురాలు మట్ట జయంతిగౌడ్, సంయుక్త ఆధ్వర్యంలో మహిళా భేరిని నిర్వహించనున్న సందర్భంగా గురువారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. కేంద్రం చట్టసభల్లో మహిళలకు కేటాయించిన 33శాతంలో బీసీ మహిళలకు 50 శాతం సబ్ కోటాను కేటాయించాలని ఆయన కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, నంద గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణానగర్‌లో ఐద్వా ఆవిర్భావ దినోత్సవం



జెండా ఎగుర వేసిన ఐద్వా నగర అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, వరలక్ష్మి తదితరులు

కాచిగూడ, మార్చి 13 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఐద్వా నగర కార్యదర్శి వై.వరలక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం గోల్నాక డివిజన్‌లోని కృష్ణానగర్‌లో ఐద్వా 44వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సెంట్రల్ సిటీ అధ్యక్షురాలు ఎ.పద్మ, కార్యదర్శి వై.వరలక్ష్మి హాజరై జెండాను ఎగురవేసి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ, భద్రత, ఉపాధిని కల్పిస్తూ మహిళలు పనిచేసే రంగాల్లో వేధింపులను అరికట్టాలని, అలాగే మద్యం, మారకద్రవ్యాలు, గంజాయిని నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షబాన, ఉష, రజియా, పద్మ, పార్వతి, అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోదండరామ్‌కు రామకృష్ణారావు ప్రతిభా పురస్కారం





కోదండరామ్‌కు పురస్కారాన్ని అందజేస్తున వక్తలు

తెలుగు యూనివర్సిటీ, మార్చి 13: బూర్గుల రామకృష్ణారావు ఆదర్శప్రాయులని వక్తలు అన్నారు. సుల్తాన్‌బజార్‌లో గల శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం ఆధ్వర్యంలో హైదరాబాద్ రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు జయంతిని గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. భాషా నిలయం గౌరవ కార్యదర్శి టి. ఉడయవర్లు అధ్యక్షతన జరిగిన ఈ సభలో శాసనమండలి సభ్యులు ఆచార్య కోదండరామ్‌కు బూర్గుల రామకృష్ణారావు ప్రతిభా పురస్కారాన్ని ప్రదానం చేసి సత్కరించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెల్దండ నిత్యానందరావు, ఓయూ పూర్వ రిజిస్ట్రార్ డాక్టర్ వి.కిషన్‌రావు, భాషా నిలయం ఉపాధ్యక్షులు కె.చంద్రప్రకాశ్‌రావు పాల్గొని బూర్గుల పేరిట నెలకొల్పిన పురస్కారాన్ని కోదండరామ్‌కు ప్రదానం చేయడం సముచితమని ప్రశంసించారు.

## జుమ్మేరాత్‌బజార్‌లో గురువారం అంగడి నిర్వహించుకోవాలి

సుల్తాన్‌బజార్, మార్చి 13: గోషామహల్ నియోజకవర్గంలోని జుమ్మే రాత్ బజార్‌లో ప్రతి గురువారం నిర్వహిస్తున్న సంతలో వ్యాపారాలు చేసే వారు స్థానిక ప్రజల రాకపోకలకు కలిగిస్తున్న ఆటంకాలను నివారించేలాజీహెచ్ఎంసీ అధికారులు చర్య లు తీసుకోవాలని గోషామహల్ సమగ్రాభి వృద్ధి కమిటీ కన్వీనర్ పి.నాగేశ్వర్ డిమాండ్ చేశారు. గురువారం కమిటీ ఆధ్వర్యంలో స్థాని కంగా ఆయా బస్తీల ప్రజలను, విద్యా సంస్థల అభిప్రాయాలను సేకరన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సేకరణలో భాగంగా బస్తీల ప్రజలు, విద్యా సంస్థలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులకు రోడ్డుకి ఇరువైపుల క్రమబద్ధీకరణ లేకుండా చేస్తున్న అంగడి రోజు వ్యాపారుల తీరువల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం జరుగుతున్నదని కమిటీ పరిశీలనలో తేలింది. దీంతో కమిటీ సభ్యులు జీహెచ్ఎంసీ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ రవీంద్రబాబును కలిసి వినతి పత్రం అందజేశారు. గోషామహల్ సమగ్రాభి వృద్ధి కమిటీ సభ్యులు కె.జంగయ్య, బి.సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు



కిషన్‌నగర్‌లో ఎంఐఎం నాయకుడు మూసా ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆరగించారు.

–మెహిదీపట్నం, మార్చి 13

## వృద్ధురాలు అదృశ్యం



పాపమ్మ

కాచిగూడ, మార్చి 13: మతిస్థిమితం లేని వృద్ధురాలు అదృశ్యమైన ఘటన కాచిగూడ పీఎస్ పరిధిలో జరిగింది. ఎస్ఐ పి. రవి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నింబోలి అడ్డాలోని డాక్టర్ నారాయణ గల్లి ప్రాంతానికి చెందిన టి. పాపమ్మ(80)కు కొంతకాలంగా మతి స్థిమితం లేదు. ఈ నెల 10వ తేదీన ఇంట్లో నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లి తిరిగి రాక పోవడంతో కొడుకు సుభాష్ గురువారం కాచిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మౌలిక సదుపాయల కల్పనకు కృషి

చార్మినార్, మార్చ్ 13: ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించడానికి ఎం ఐ ఎం పార్టీ ఎప్పుడు ముందంజలో ఉంటుందని యాకుత్ పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్‌తెలిపారు. నియోజకవర్గం లోని ప్రతి వార్డులో నెలకొన్న స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 4కోట్ల పైచిలుకు నిధులతో సీసీ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయల కల్పన కోసం పనులు జరుగుతున్నాయని తెలిపారు.



యాకుత్ పురలో సీసీ రోడు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

## అరెకటిక సమావేశాన్ని దిగ్విజయం చేయాలి

సుల్తాన్‌బజార్, మార్చి 13: ఈ నెల 15న తెలంగాణ భవన్‌లో ఆరెకటిక ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆరెకటిక రాష్ట్ర నాయకులు ఉల్కుందకార్ నవీన్ రాజ్ తెలిపారు. గురువారం అఫ్జల్గంజ్‌లో ఆయన మాట్లాడుతూ అరె కటికలు ఆర్థికంగా రాజకీయంగా ఉపాధి అవకాశాలు లేక కొట్టుమిట్టాడుతున్నారని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని అరెకటికల కోసం నిర్వహిస్తున్న ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి పెద్ద ఎత్తున హాజరై దిగ్విజయం చేయాలని ఆయన కోరారు.

## ఉస్మానియాలో ప్రతి నెలా 3,500 మంది రోగులకు డయాలసిస్





ఉస్మానియాలో ప్రపంచ కిడ్నీ డే సందర్భంగా ప్రజా అవగాహన వాక్ లో పాల్గొన్న దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాకేశ్ సహాయ్, నెఫ్రాలజీ విభాగాధిపతి డాక్టర్ మనిషా సహాయ్

సుల్తాన్‌బజార్, మార్చి 13 : భారతదేశంలో కిడ్నీ వ్యాధి సాధారణమైందని, ప్రతి సంవత్సరానికి సుమారు రెండు లక్షల మంది కిడ్నీ వైఫల్యానికి గురవుతున్నారని ఉస్మానియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాకేశ్ సహాయ్ అన్నారు. గురువారం ప్రపంచ కిడ్నీ డే సందర్భంగా దవాఖాన నెఫ్రాల జీ విభాగాధిపతి డాక్టర్ మనీషా సహాయ్ నేతృ తంలో ప్రజా అవగాహన వాక్, కిడ్నీ క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ప్రజా అవగాహన వాక్కు, కిడ్నీ క్విజ్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవగాహనరాహిత్యం వలన ప్రతి సంవత్సరం రెండు లక్షల వరకు రోగులు క్కీడ్నీ వైఫల్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. రోగులు మూత్రపిండాల వైఫల్యానికి గురైతే డయాలసిస్ లేదా కిడ్నీ మార్పిడిని చేయించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందన్నారు. ఉస్మానియా దవాఖానలో ప్రతి నెలా 3,500 మంది రోగులకు డయాలసిస్ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా దవకాన నెఫ్రాలజీవో ఆధ్వర్యంలో 800 మంది రోగులకు విజయవంతంగా కిడ్నీ మార్పిడిని నిర్వహించామని అన్నారు. దవాఖానకు వచ్చే పేద రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు, నెఫ్రాలజీ విభాగాధిపతి డాక్టర్ మనీషా సహాయ్ మాట్లాడుతూ.. మూత్రపిండాల వ్యాధికి మధుమేహం, అధిక రక్తపోటు, నొప్పి నివారణ మందులను, స్థానిక ఔషధాలను వాడటం, వృద్ధుల వయస్సు, మూత్రపిండాల్లో రాళ్లు, ఊబకాయం వంటివి ప్రమాద కారకంగా నిలుస్తున్నాయన్నారు, మూత్రపిండాల వ్యాధికి ఎటువంటి లక్షణాలు ఉండకపోవచ్చు కానీ ముందుగా పరీక్షలు నిర్వహించుకొని గుర్తించడం ఎంతో ఉత్తమం అని ఆమె అన్నారు. మూత్రపిండాల పనితీరును అంచనా వేయడానికి యూరిన్ ఆల్బుమిన్, క్రియాటిన్ రక్త సాధారణ పరీక్షలను నిర్వహించి తెలుసుకోవచ్చునని అన్నారు. ఆరోగ్య కరమైన జీవనం అంటే నిత్యం ఒక అర టీ స్పూన్ కంటే తక్కువ ఉప్పు, ఎర్ర మాంసం తినకుండా ఉండడం ఎంతో మంచిదని అన్నారు. నిత్యం 6 నుంచి 8 లీటర్ల నీటిని సేవించడం, నడవడం, రోజుకు 7 గంటల పాటు నిద్రపోవడం, తాజా కూరగాయలను తీసుకోవడం మూత్రపిండాల వ్యాధిని నివారించడంలో దోహదపడుతుందన్నారు. దవావఖాన ఆర్ ఎంఓ 1 డాక్టర్ జయకృష్ణ, ఆర్ఎంవో లు డాక్టర్ కవిత, డాక్టర్ రఫీ, డాక్టర్ సిద్ధిఖీ, డాక్టర్ విజయ భాస్కర్, విద్యార్థులు, ఇంటర్న్ విద్యార్థులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

చార్మినార్, మార్చి 13: ఇరువర్గాల పండుగలు ఒకేసారి రావడంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని దక్షణ రాష్ట్రాల ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు రషీద్ షరీఫ్ తెలిపారు. హోలీ, రంజాన్ శుక్రవారం ఒకేసారి రావడం పట్ల అయన తన కార్యాలయంలో మాట్లాడుతూ.. ఎవరి పండగలు వారి వారి సంస్కృతికి నిదర్శనమని, సమాజ శాంతి కోసం మత సారస్యం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఎవరి పండగలు వారు జరుపుకుంటూ ప్రశాంత వాతావరణానికి భంగం కలుగ కుండా వ్యవహారించాలని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చెయ్యడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

సుల్తాన్ బజార్, మార్చి 13:రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే నెపంతో మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సభ నుండి సస్పెండ్ చెయ్యడాన్ని బీఆర్ఎస్‌వీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోలుపునూరి శ్రీకాంత్‌గౌడ్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకాక, ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా, ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల గొంతుకగా అసెంబ్లీలో నిలదీస్తూ ప్రజల పక్షాన ఉంటూ పోరాటం చేస్తున్న శాసన సభ్యుడిని సస్పెండ్ చేయడం సిగ్గు మాలిన చర్య అని ఎద్దేవా చేశారు . ప్రశ్నించే గొంతుకలను నొక్కాలని ప్రయత్నం చేస్తే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను తక్షణమే అమలు చెయ్యకుంటే, రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులపై తిరుగుబాటు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## శోషన ప్రక్రియ పూర్తి అవడం సంతోషకరం

సుల్తాన్ బజార్,మార్చి 13: శోషన (సరెండర్) ప్రక్రియ పూర్తయిందని ప్రకటించడం సంతోషకరమని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నరహరి అన్నారు. గురువారం కోఠిలోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ చాంబర్‌లో డీఎంఈ డాక్టర్ నరేందర్ కుమార్‌ను ఆయన సంఘం సెక్రటరీ జనరల్ డాక్టర్ లాలూ ప్రసాద్ రాథోడ్, కోశాధికారి ఎంకే రవూఫ్‌లతో కలిసి పుష్పగుచ్చం అందించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శోచన (స రెండర్) 2025 ప్రక్రియ పూర్తి అవడంతో డైరెక్టర్ ఆఫ్ హెల్త్, తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ల నుంచి సుమారు 80 మంది వైద్యులు డీఎంఈ వైపుకు మారారని వివరించారు. ఈ ప్రక్రియ విజయానికి సహకరించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినాజెడ్, డీఎంఈలు డాక్టర్ నరేంద్ర కుమా ర్, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ శివరాం ప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన అసిస్టెంట్ ప్రొఫెసర్లందరికీ అభినందనలు తెలిపారు.

## కార్మికుల సేవలు వెలకట్టలేనివి

రవీంద్ర భారతి, మార్చి 13 : పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని సర్కిల్ 16 డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ బాబు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉజ్వల సాంస్కృతిక, సామాజిక, స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు అవార్డుల ప్రదానోత్సవం తెలంగాణ భాష సంస్కృతి శాఖ సౌజన్యంతో రవీంద్ర భారతి లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మారుతి దివాకర్ బాబు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పరిశుధ్య కార్మికుల సేవలు అపురూపమైనవన్నారు. కార్మికులు ఉదయం నుంచి తమ విధులు నిర్వర్తించి నగరాన్ని అందంగా తీర్చిదిద్దడానికి వారు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వారిని గౌరవించుకోవడం సంతోషంగా ఉందన్నారు. బాగ్అంబర్ పేట్ కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డి మాట్లాడుతూ.. మహిళాళ దినోత్సవం సందర్భంగా ఉజ్వల సంస్థ సఫాయి కార్మికుల సేవలను గుర్తించి వారిని సన్మానించడం అభినందనీయమన్నారు.బీఆర్ఎస్ అంబర్ పేట్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, సంస్థ అధ్యక్షురాలు ఎం . లక్ష్మి పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

The General Public arc hereby informed that my clients **(1) Smt. S.MEGHANA,** Wife of Singitam Manik Prabhu, aged about 68 years, Occupation: Household, Resident of Flat No. 302, Sai Durga Satyawati Residency, Maruti Nagar, Road No. 2, Kothapet, Hyderabad-500 060, Rangareddy District, **(2) SAI KRISHNA,** Son of Singitam Manik Prabhu, Aged about 31 years, Occupation: Private Employee, Resident of Flat No. 302, Sai Durga Satyawati Residency, Maruti Nagar, Road No. 2, Kothapet, Hyderabad-500 060, Rangareddy District, **(3) SINGITAM SRIKANTH,** Son of Late Singitam Kihan Rao, Aged about 73 years, Occupation: Business, Resident of Flat No. 302, Kalyani Apartment, Nimboli-adda, Kachiguda, Hyderabad and **(4) SINGITAM NANDA KUMAR,** Son of Late Singitam Kishan Rao, Aged about 62 years, Occupation: Business, Resident of H.No. 11-5-274/2, Venkateshwara Colony, Road No. 3, Rangareddy have agreed to sell all that part and parcel of house property bearing Municipal Nos. 15-2-540, 15-2-541 and 15-2-542 admeasuring an area of 293.46 Sq.yards consisting of Ground and First Floors, situated at Gowliguda Chaman, Hyderabad and bounded on the North by Road, on the South by Neighbours house, on the East by Neighbours house and on the West by Neighbours house to **(1) M.RAGHUNANDAN YADAV,** Son of Late Tuljaram Yadav, Aged about 65 years, Occupation: Business, **(2) M.JUGAL KISHORE YADAV,** Son of M.Raghunandan Yadav, Aged about 33 years, Occupation: Business and **(3) Smt. PRIYANKA YADAV,** Wife of Jugal Kishore Yadav, Aged about 30 years, Occupation: Housewife, all resident of H.No. 15-5-192, Osmanshahi, Hyderabad, Telangana and received substantial amount as advance and earnest sale consideration and now my clients are intending to complete the sale transaction by executing a registered sale deed in favour of the above said purchasers.

It is therefore, the General Public are hereby informed that if any person or persons have any manner of any right, title, interest, possession, ownership etc., in and over any part of the above said property or any type of claim or objection for the completion of the above said sale transaction, then he/she/they must put his/her/their claims/objections with the undersigned in writing supported by documentary evidence within Seven (7) days of publication of this public notice, failing which it shall be presumed that the above said property is free from all types of encumbrances/charges/claims etc., and no person(s) has any claim, interest etc., in and over any part of the above said property and the sale transaction shall be completed and the rights of any person if any, therein shall be deemed to have been waived by him/her/them and any objection or claim made thereafter by any person(s) shall be treated as null and void and not binding upon my clients.

**Sd/- MANIKLAL YADAV,**
**B.Sc., LLB., Advocate**
205/A, Second Floor, Mayur Kushal Complex, Gunfoundry, Abids, Hyderabad-500 001, T.S.,
**Cell No. 9346439576,**
Email: maniklalyadav@ymail.com
Place: Hyderabad, Date: 23-02-2025